# నిర్మాతలు

కవి :
    పింగళి నాగేంద్రరావు

స్క్రీన్ ప్లే :
    కే. వి. రెడ్డి  కే. కామేశ్వరరావు

సంగీతము :
    ఓగిరాల రామచంద్రరావు

నృత్యములు :
    వి. కృష్ణమూర్తి

సహాయదర్శకులు :
    కే. కామేశ్వరరావు, B. A.
    డి. బి. జి. తిలక్

నిర్మాణ కార్యదర్శి :
    వి. నాగేశ్వరరావు, B. A.

ఫోటోగ్రఫీ :
    మార్కస్ బార్ట్లీ

సౌండ్ రికార్డింగ్ :
    ఎ. కృష్ణన్, B. A.

ఆర్టు :
    కె. నాగేశ్వరరావు, B. A.

లెబోరేటరీ :
    సేన్‌గుప్త, B. Sc.,

మేకప్ :
    హరిబాబు

ఎడిటింగ్ :
    జంబులింగం, మణి

ప్లేబాక్ పాటలు :
    పి. లీల, & జి. వెంకటేశ్వరరావు

స్టూడియో : వాహినిస్టూడియోస్

డైరెక్షన్ కే. వి. రెడ్డి, B. Sc., (Hons.)

# నటీనటులు

| | |
|---|---|
| డాక్టరు సుబ్బారావు | శాంతకుమారి |
| శివరావు | మాలతి |
| రేలంగి | శ్రీరంజని (జూనియర్) |
| జి. సుబ్బారావు | టి. జి. కమల |
| శివరాం | హేమలత |
| గౌరీపతిశాస్త్రి | కనకం |
| సదాశివరావు | లక్ష్మీరాజ్యం (జూనియర్) |
| వి. నాగేశ్వరరావు | సీత |
| వి. లక్ష్మీకాంత కవి | అన్నపూర్ణ |
| వి. కోటీశ్వరరావు | అంజనీబాయి. — తదితరులు |




## కథా సంగ్రహము

శ్రీ పార్వతీ పరమేశ్వరులు, లోకాల్ని కటాక్షిస్తూ, ఆకాశంలో విజయం చేయుచుండగా, భూలోకంనుంచి, హృదయ విదారకమైన ప్రార్థన ఒకటి వినుపించింది; ఆగి చూడగా, ఒక సుకుమారి సుందరి, దీనాతి దీనంగా దేవిని ప్రార్థిస్తోంది. ఆమె చెంత నొక ఎలుగుబంటి ఉంది. ఆ ఎలుగుబంటి ఆమె భర్త అనీ, ఆ విపరీతమెలా సంభవించిందీ వినుమనీ, పార్వతికి, పరమేశ్వరు లిలా సెలవిస్తున్నారు.

ఉగ్రసేన మహారాజునకు, రూపసుందరి, హేమసుందరి, గుణసుందరి అని ముగ్గురు కుమార్తెలు. గుణసుందరిని కని, రాణి, స్వర్గస్థురాలైంది. నాటినుంచి, మహారాజు, కుమార్తెలే సర్వంగా, సర్వ రాజకీయాలూ విడిచిపెట్టి, వాళ్ళ ఆలనా పాలనా స్వయంగా చూస్తూ, తల్లిలేనిలోపం లేకుండా ఆ బిడ్డల్ని పెంచాడు. ఆ తన్మయత్వంలో పదహారేళ్లు గడిచాయి.

రాజుగారికి, హారమతీ కాలమతీ అని ఇద్దరు మేనల్లుళ్ళున్నారు. పట్టి 'అకలెక్కువ తెలివితక్కువ' బడుద్ధాయిలు. వాళ్ళని పెద్దమ్మాయిల

కని నిర్ణయించి, చిన్నమ్మాయికికూడా వరుడు చిక్కగానే, మూడు పెళ్ళిళ్ళూచేసి, కుమార్తెలకు రాజ్యమిచ్చి, మహారాజు విశ్రాంతి తీసుకుందా మనుకున్నాడు.

అంతలో మహారాజుగారి షష్ఠిపూర్తి మహోత్సవం జరిగింది. ఆరోజున, సగర్వంగా, కుమార్తెలను వెంటబెట్టుకొని, మహారాజు, రాజసభకు వెళ్ళి, తనరాజ్య మిక తన కుమార్తెలదే అని ప్రజలకు ప్రకటించి, కుమార్తెలను కూడా, తనమీదగల ప్రేమాధిక్యతను, సభలో వెల్లడించ వలసిందిగా కోరాడు. రూపాహేమలు, జాణలూ, స్వార్థపరలూ, తడుముకోకుండా, తీయని మాటలతో, తమకు తండ్రే సర్వం అని బొంకారు. గుణసుందరి పట్టి సత్యకాలపుపిల్ల. నిజానికి, తండ్రిమీద తనకెంతో ప్రేమవున్నా, "స్త్రీకి భర్తే సర్వం. అదే విధాయకం" అని సత్యం చెప్పింది. అందు కుగ్రుడై మహారాజు "కృతఘ్నురాలా, భర్త కుంటీ, గృడ్డీ, మూగా, చెవిటీ, వృద్ధూ అయితే, అతడే సర్వమని ప్రేమిస్తావా" అన్నాడు. "దేవుడటువంటి భర్తను నిర్ణయిస్తే తప్పక ప్రేమిస్తా" నంది గుణ. "కన్యకు భర్తను నిర్ణయించేది తండ్రా దేవుడా" అన్నాడు మహారాజు. "దేవుడే" అంది గుణ. "అయితే ఈ మూర్ఖత్వానికి, నీకు శాస్తిచేస్తా" నని గద్దించాడు మహారాజు.

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? మర్నాడే ముహూర్తం పెట్టించి, మహారాజు, రూపాహేమలను హారమతీ కాంతులకూ, పాపం, గుణను, కుంటీ గృడ్డీ మూగా చెవిటీ అయిన ఒక వృద్ధునికి ఇచ్చి, మూడు పెళ్ళిళ్ళు కళ్ళుమూసుకుని చేయించాడు. గుణ దైవంమీద భారంవేసి ఊరుకుంది.

నమ్మినవాళ్ళకి దైవం తోడ్పడడూ? మహారాజు ఏరికోరి తెచ్చిన ఆ గుణసుందరి భర్త, కుంటీకాడు, గృడ్డీకాడు, మూగాకాడు, చెవిటీ



కాడు. మర్నాడు వింతగా విజృంభించాడు. కోటంతా ఒక కొలిక్కి వచ్చింది. తాను గుణకి శాస్తిచేద్దామనుకుంటే, వీడెవడో తనకు శాస్తి చేశాడే! మహారాజు మండిపడుతూ "నన్ను మోసంచేశావా! ఎవడవురా" అని గర్జించాడు. గుణభర్త, ఠీవిగా, "నేను దైవాధీనా న్నని నవ్వాడు. దానితో కంపరమెత్తి, ఆ దైవాధీనాన్ని కొట్టబోయి, మహారాజు, దైవోపహతుడై, దభాల్న పడ్డాడు. ఆపాటు గ్రహపాటై మహారాజు మంచంపట్టి అంగలార్చాడు. గుణ దుఃఖిస్తూ దగ్గిరికివెళితే "ఇది నా చావుకు పుట్టింది; వాడేదో పంపకం; వీళ్ళని సాగనంపం" డని మహారాజు ప్రలాపించాడు. ఎప్పటికైనా మేమేలే నీకు దిక్కయ్యేదని మహారాజును హెచ్చరించి, దైవాధీనం గుణను తీసుకొని వెళ్ళిపోయాడు.

ఆ ఊరిచివర, ఎరుకల గూడెంలో, దైవాధీనం కాపురంపెట్టాడు. గుణసుందరికి వింత భర్తతో క్రొత్తకాపురం. తండ్రిని తల్చుకొని చింత, కాని, దైవాధీనం, చిత్రకారుడుగా, గాయకుడుగా, నాట్యవేత్తగా, రోజుకొక ప్రజ్ఞావిశేషంతో ప్రసన్నుడౌతూ, గుణ కాశ్చర్యాన్ని కలిగిస్తున్నాడు. తన భర్తలో ఏదో గొప్ప రహస్యముందని, గుణకి విశ్వాసం కలుగుతోంది.

మంచంలో పడి మహారాజు మహాయాతన పడుతున్నాడు. తండ్రే సర్వమని బొంకిన రూపాహేమలు, తండ్రియెడల దయాదాక్షిణ్యాలు లేకుండా, రాజ్యమెప్పుడు వస్తుందా అని చూస్తున్నారు. ఆ రోజు కారోజు రాజుగారి వ్యాధి విషమిస్తోంది. రాజవైద్యుడు, శస్త్రచికిత్స చేస్తేనేగాని మహారాజు బ్రతుకడన్నాడు. అయితే, బలవంతంగా అయినా సరే, శస్త్రచికిత్స చెయ్యమన్నారు కూతుళ్లు. "మీ ప్రేమ యింతేనా! నన్ను కోయిస్తారా" అని మహారాజు గగ్గోలుపెట్టాడు. ఆ గోల చూడలేక, ఆ రాజవైద్యుడు, మహేంద్రమణిని తెప్పించగలిగితే,

ఆమణి నిలా తాకించగానే అలా జాడ్యంపోతుందని సూక్ష్మంచెప్పాడు. అంజనం వేయించగా, ఆ మహేంద్రమణి, మహేంద్ర పర్వతంలో ఉందనీ, దాని మార్గంలో సింహద్వారం, మకరద్వారం, కమలద్వారం అని మూడు ద్వారాలు, ఒక్కొక్క యక్షితచే రక్షింపబడుతూ ఉన్నాయనీ, అది దుస్సాధ్యమనీ తెలిసింది. అయితే ఆ యక్షితల్ని గెలిచి, మహేంద్రమణిని తెచ్చి, తనను రక్షించినవానికి తన రాజ్యము నిస్తానని మహారాజు ప్రకటన చేయించాడు.

మణిని తెచ్చి రాజ్యాన్నెవరు కాజేసుకు పోతారో అని, రూపా హేమలు హారమతికీ కాలమతికీ కత్తులుకట్టి, మణిలేనిదే గడప త్రొక్కరాదని శాసించి పంపారు. యక్షితలేమిటో ఆ ద్వారాలేమిటో తెలిస్తేగా భయానికి. అదేదో సరదాగా వాళ్ళూ తలలు విసురుకొంటూ వెళ్ళారు.

తండ్రి నెలా రక్షించుకోటం? తలుచుకుంటే తనభర్త రక్షించగలడు. దుఃఖిస్తూ, గుణ, భర్తపాదాలమీదపడి, తండ్రికి ప్రాణభిక్ష పెట్టమని ప్రార్థించింది. అప్పుడు, దైవాధీనం ప్రసన్నుడై, తాను కామరూప విద్యావంతుడినని చెప్పి, నిజరూపం ధరించి చూపి, "నేను వీరసేనుడననే రాజకుమారుణ్ణి. రాజ్యభ్రష్టులై తల్లిదండ్రులు గతించగా, ఒక తపస్వి పెంచి, ఒక్క కామరూప విద్యతప్ప అన్నివిద్యలూ నాకు నేర్పాడు. నేనీ కామరూప విద్యను తస్కరించగా చూచి, ఈ నీ విద్యా రహస్యం నీ భార్యకుతప్ప ఎవరికి తెలిసినా నీ వెలుగుబంటి వైపోతావని ఆయన నన్ను శపించారు. కనుక జాగ్రత్త! నీ వీ రహస్యాన్నెవరికైనా చెపితే నే నెలుగుబంటినైపోతాను సుమా" అని గుణకు నచ్చచెప్పి, మళ్ళీ ఎప్పటి ముసలిరూపం ధరించి, మణికోసం బయలుదేరి వెళ్ళాడు.

దారిలో హారమతీ కాలమతులను కలుసుకుని, వాళ్ళను దద్దమ్మల్ని చేసి ఆడిస్తూ, దైవాధీనం, కీకారణ్యందాటి, నేలసారంగ మార్గంలో



వెళ్ళి, అతి భయంకరంగా, అత్యద్భుతంగా, సమ్మోహనకరంగా ఉన్న సింహద్వార, మకరద్వార, కమలద్వారాల్ని చేరి, అక్కడ కాపలా ఉన్న ప్రతీ యక్షితచేతా హారమతీ కాలమతులు చావసిద్ధపడి చివరికి మూర్ఛపోగా, ఆ యక్షితల్ని తన యుక్తిచాకచక్యాలతోనూ కామరూప విద్యాప్రభావంతోనూ గెలిచి, మంత్రంతో సహా మహేంద్రమణిని సాధించాడు. హారమతీ కాలమతుల్ని మూర్ఛ తేర్చి, మంత్రంపఠించి మణిని పలికించి చూపాడు. ముగ్గురూ గృహోన్ముఖులై, దారిలో కాళికాలయందగ్గర కాస్త విశ్రాంతి తీసుకుందామనుకున్నారు. దైవాధీనం, మణిని తలక్రింద పెట్టుకుని పడుకున్నాడు, హారమతీ కాలమతీ, దుస్సంకల్పంతో కపటనిద్ర నటిస్తున్నారు.

ఆదేసమయాన, తనను తలుచుకుని పశ్చాత్తాప పడుతున్నాడని విని, తండ్రిని చూట్టానికి గుణసుందరి కోటలోకి వెళ్ళింది. గడపలోనే రూపా హేమలు గుణ నటకాయించి అనరాని మాటలన్నారు. నీ భర్త హీనుడూ దరిద్రుడూ అన్నారు. పతినింద సహించలేక ఆవేశంవచ్చి, గుణసుందరి, "నా భర్త హీనుడుకాదు. కామరూపవిద్య తెలిసిన వీరసేన మహారా"జని గర్వంగా చెప్పింది. సరిగా ఆ క్షణాన, హారమతీ కాలమతీ, నిద్రలో ఉన్న దైవాధీనాన్ని ఒక పాడు భావిలో పడవేసి, మణిని తీసుకుని, ఇంటి కుడాయించారు. గుణసుందరి చెప్పకూడని రహస్యాన్ని చెప్పడంచేత, పాపం దైవాధీన మా భావిలోపడ్డప్పుడే ఎలుగుబంటి అయిపోయాడు. దుఃఖిస్తూ ఎలాగో పైకివచ్చి ఇంటిదారి పట్టాడు.

గుణసుందరి, తన అపరాధ కారణంగా, భర్త ఎలుగుబంటి అయిపోయి ఉంటాడని, గోడు. గోడున ఏడుస్తూ, ఇంటికివచ్చి స్పృహతప్పి పడిపోయింది.

పారమతీ కాలమతీ మణినితెచ్చి మహారాజునెదుట పెట్టారు. కాని మంత్రం మరచిపోవటంచేత మణి పలకలేదు. మహారాజు ప్రాణాల వదులుతున్నాడు.

దైవాధీనం, అంటే ఎలుగుబంటి, గూడెంలోకి రాగానే అంతా కేకలువేస్తూ బడితెలతో వెంటపడ్డారు. ఆ కేకలు విని గుణసుందరి దుఃఖిస్తూవచ్చి వాళ్ళనివారించి, ఎలుగుబంటి నింట్లోకి తీసుకొని పోయి, చేతులారా చేసుకున్న పాపఫలమని మొత్తుకొంటూ, తన భర్త శాప విమోచనకై...లోకమాతవు నిన్నలా ప్రాధేయపడి ప్రార్థిస్తోంది అని పరమేశ్వరులు చెప్పగానే, మాతృహృదయం క్షణమాగుతుందా, ఇప్పుడే ఆ అమ్మాయిని రక్షించాలంది పార్వతి.

తక్షణం పార్వతీ పరమేశ్వరులు, కిరాతదంపతులై భూమినవతరించి, ఆ ఎలుగుబంటిని తీసుకొని మహారాజు నెదుటికివెళ్ళి, నవరస భరితంగా చిత్రనాటకం నడిపి, రూపాహేమలు మోసకత్తెలనీ, గుణసుందరే నిజంగా తండ్రిని ప్రేమించిందనీ చాటించి, ద్రోహులైన పారమతీ కాలమతులను శిక్షించి, ఎలుగుబంటిని దైవాధీనంగాచేసి, మణిని పలికించి మహారాజును స్వస్థునిచేసి, గుణసుందరికి పరమేశ్వరు డనుగ్రహించిన భర్తను చూడండని ఆ దైవాధీనాన్ని వీరసేన రాజకుమారునిగా వెలయించి, అందరూ ఆనందభరితులై స్తోత్రంచేయగా, అందర్నీ దీవిస్తూ, మళ్ళీ ఆకాశంలోకి విజయంచేశారు.




గుణసుందరి :

ఓ మాతా ! రావా ! మొరవినవా !
నీవు వినా దిక్కెవరే ! ఓ రాజరాజేశ్వరి ! ॥ఓమాతా॥
దీనజనావన దీక్షాపరవని, మానక నిన్నే మదినమ్మితినే
వ్రతములు, పూజలు, ఫలరహితములా ! భక్తురాలియెడ దయలేదా॥
ఎవ్వరు పడనీ ఎన్నడు గననీ ఈ దుర్విధినే నెటులభరింతునె
జాలి కలుగదా నా గతిగనిన, జీవితాంతమిక ఇంతేనా ॥ఓ॥

రూపసుందరి, హేమసుందరి :

కలకలా ఆ కోకిలేమో, పలుకరించే వింటివా !
ప్రణయ కలహము వార్తలేవియో, విన కుతూహలమన్నదే ॥కల॥
బాలమనసున భావమేమో, పూల ఘుమఘుమలాడెనే
ప్రియునికోసం బాలి అయితే, సాయమే తానన్నదే ॥కల॥
ప్రేమయేమో విరహమేమో, భామవింతగనున్నదే
తలచి తలచే వరుడు ఎవడో, పిలచివస్తానన్నదే ॥కల॥

రూపసుందరి, హేమసుందరి :

చల్లని దొరవే లే, చల్లని దొరవే లే
చల్లనీ దొరవేలే, చందమామా...నీ
అల్లరి చాలించవోయ్ చందమామా ॥
చల్లని నీ వెన్నెలలో ఒళ్ళుకందెనోయీ
యీ చల్లని నీ వెన్నెలలో ఒళ్ళుకందెనోయీ, మా
ఒళ్ళుకందెనోయీ........

ఝల్లు ఝల్లుమంటూ, ఝల్లు ఝల్లుమంటూ, మా
ఉల్లమదిరెనోయీ! చందమామ! ఓ చందమామ! ఓచందమామా॥
వన్నెలదొరవేలే, వన్నెలదొరవేలే చందమామా నీ
వెన్నెల చాలించవోయ్ చందమామ॥
పిల్లగాలి ననికొల్పి మా వల్లెలు కదిలించావ్,
మా వల్లెలు కదిలించావ్,
మా ఒళ్ళును పులకించావ్.
వలపుతోటి చెలగాటకు
గిలిగింతలు సలిపావే॥ చందమామ, ఓచందమామ, ఓచందమామ॥
తారలదొరవేలే, తారలదొరవేలే చందమామా నీ
తీరులు చాలించవోయ్ చందమామ,
ఓ చందమామ ఓ చందమామ॥

గుణసుందరి :

ఉపకార గుణాలయవై ఉన్నావుకదే మాతా ॥ఉప॥
అపరాధము లన్ని మరచి ఆదరింపవే! మాతా ॥ఉప॥
తెలివిలేని అహములతో, తెలియరాని బాధలతో
కలతచెందు జీవుల మము మేలుకొలిపి ఏలుకొనగ. ॥ఉప॥
ఏనాడో, ఎచ్చటనో ఈ నాటక పరిసమాప్తి!
జ్ఞానమొసగి దారిజూపి, దీనుల మము దీవింపగ. ॥ఉప॥

గుణసుందరి :

కల్పక మతల్లివై ఘనత వెలసినగౌరి!
కల్యాణహారతిని కళవు నీవె దేవి
ఇలవెల్పువై ఉంటివే, ఇల్లెల్ల శుభకళల దీపింపవే...ఓతల్లి ॥కల్ప॥



శతకోటి శాఖలును ఫలపుష్ప భరితములు
ఓ కల్పకమతల్లి! తను వెల్ల ఘుమఘుమరో
నవపరిమళ మీయవే, మాపూజ నవమల్లికలను గొనవే ॥కల్ప॥

మానవులు దేవతలు మనుట నీ నీడనే
ఓకల్పకమతల్లి! పెద్ద ముత్తైదువవు
పేరటాలవు రాగదే, మ్రొక్కెంది ఘనశుభము దీవింపవే. ఓతల్లి
జయముగా దీవింపవే, గైకొనవె జయహారతిని దేవిరో! ॥కల్ప॥

నేపథ్యంలో (Back Ground): ఘంటశాల

అమ్మ మహాలక్ష్మి దయసేయవమ్మా, మమ్మ మా పల్లె పాలింప
వమ్మా ॥అమ్మ॥

ఎన్నినోముల పంటవో అమ్మా! ఏమిపుణ్యాల ఫలమవో అమ్మా॥
నీవు పట్టింది బంగారమమ్మా! నీవు మెట్టింది స్వర్గమే అమ్మా
నీవు పలికింది నిజధర్మమమ్మా! నీవు మాభాగ్యదేవతవె అమ్మా॥అమ్మ॥

ఎరుకలు హీనజనులని వెరువవలదమ్మా
పరువున రాచవారిని తీసిపోమమ్మా
నిను కన్నబిడ్డగ చూతుమే అమ్మా
నిను కంటిపాపగ గాతుమే అమ్మా ॥అమ్మ॥

దైవాధీనం :

ఓహోరె ఓహోరె బ్రహ్మదేవుడా - నీ
వెంత హాంతకారివయ్య బ్రహ్మదేవుడా - నీ
వెంత బుద్ధిశాలివయ్య బ్రహ్మదేవుడా,
ఊరులేని పేరులేని ఒట్టి దరిద్రుణ్ణి...పట్టి...కొట్టి...
పట్టి కొట్టి రాజావారి అల్లుని చేశావే

పట్టి కొట్టి రాచకూతురి పొంగుణ్ణిచేశావే...అహ
ఎంతపని చేస్తివయ్య బ్రహ్మదేవుడా... ॥నీవెంత॥
...అయ్యారే...హాతవిధీ...తొందరినా...
ఎండ కన్నె యెరుగనట్టి రాచముద్దుల గుమ్మను
పొండివాని మెడకుకట్టి ఏలుకోపో అని, దేవుడా...దేవుడోయ్
ఏమిరాత రాస్తివయ్య! బ్రహ్మదేవుడా నీ
కేమి భాగోతమయ్య! బ్రహ్మదేవుడా నీకేమి బుద్ధిశాలివయ్య
బ్రహ్మదేవుడా!

దైవాధీనం :

చిటితాళం వేస్తినంటే-చిట్టంటులు చేస్తినంటే
సిగ్గుకేళే సడలిపోవాలే॥
ఓ - రంగురంగుల రమణిరంగీ
రింగు రింగున యెగిరి రావోళె
ఏఊరు ఏలినావో, ఏపేర వెలసినావో
నైనమేమీ తెలియకుండగనే॥
ఓ - బోసినవ్వుల పూలరంగా
వానికన్నియ వలచి వచ్చేనా!
మనవలపూ - మనమనసూ మనమాటా ఒకటైతే
ఊరుపేరుల ఊసె ఉండదుగా॥
ఓ - రంగురంగుల రమణిరంగీ
సన్నసన్నగ సరసకొచ్చేవా!
మనసంటే ఎంతవరకో మాటంటే ఎంతనిజమో॥
నైనమేమీ తెలియకుండగనే...॥
ఓ - బోసినవ్వుల పూలరంగా
కులము కన్నియ కూడి వచ్చేనా



చిలుకా గోరింకలముగా, కలసిమెలసి పోలగిపోతే
ఊరుపేరుల ఊసె ఉండదుగా...॥
ఓ - రంగురంగుల రమణిరంగీ
రింగు రింగున యెగిరి రావోళె.

వీరసేనుడు :

ఓ - ఓహో! చారుశీలా! ఓ జవరాలా! సొగసుభళా
ఓ - కూతబాలా! నిన్‌గన, వలపు పులకలూగెను బులబులా
కన్నుల్లో విందరయి, వెన్నెల్లో వసంతమై
చిన్నీ! నీ హొయల్ గుబుల్ గుబాళించే నవాజోహారాలే
చెంగావి చీరకళలో, రంగారే నీ అంగభంగి
తంగేటి పంటై ఇంపుల్ సొంపుల్ జంపాలాడే॥
కుశాల్ జోడీ, రసికరమణీ, వగల్ జిమ్మి, వరించేవో ఓహోహో!
నా మెళ్ళోదండై, తల్లో పూవై నెగడీ
ముల్లోకా కేళీ కేళికి రావోళే బాలా వేలా లోలా॥

గుణసుందరి :

శ్రీ తులసీ ప్రియతులసీ జయమునీయవే, జయమునీయవే
సతమూ నిను సేవింతుము సత్కృపగనవే, సత్కృపగనవే ॥శ్రీ॥
లక్ష్మీ పార్వతి వాణీ అంశల వెలసీ
భక్తజనుల పాలించే మహిమ వెలరుచూ ॥శ్రీ॥
కొల్లగ శాఖలు వేసీ, పెల్లుగ దళములువిరిసీ
శుభకర పరిమళములతో పెరటివేల్పువై వెలసీ ॥శ్రీ॥
దళమున కొక విష్ణువుగా విష్ణు తులసివే - శ్రీ కృష్ణ తులసివే
జయహారతి గైకొనవే మంగళశోభావతివై. ॥శ్రీ॥

**హరమతీ, కాలమతీ :**

హర : } అదిరే ఎదురై వచ్చేదాకా పదరాహుందుకు
కాల : } పడిపోదాం।

కాల : హాయిసఖా అని ఊర్వశివస్తే ఏంచేస్తావుర అన్నయ్యా!
హర : ఛీఛీ పోవే జేజెమ్మాయని తరిమేస్తారా తమ్మయ్యా!
కాల : రాచక్రీడకు రంభేవస్తే ఏంచేస్తావుర అన్నయ్యా!
హర : మీసంత్రిప్పి రోసంచూపి వదిలేస్తారా తమ్మయ్యా!
కాల : మరి ఏడుకొండలూ ఎదురునిలుస్తే ఏంచేస్తావుర అన్నయ్యా!
హర : జై వెంకటేశునికి దణ్ణంపెట్టి ఎగిరేస్తారా తమ్మయ్యా!
కాల : అంతా అడివే అన్నిమృగాలే,ఎలుగెదురొస్తే ఏంచేస్తావ్
హర : పులినెదురేస్తా తమ్మయ్యా
కాల : పులి యెదురొస్తే?
హర : ఏనుగవుందీ
కాల : ఏనుగవస్తే?
హర : సింహాన్నొడ్డేద
కాల : సింహమెవస్తే ఏంచేస్తావ్?

హర : } నాన నాన నాననా...
కాల : }

**సింగారి :**

నాను సింగారినే మగనా హహహ॥
జాణ సింగారినే కోన సింగారినే ॥నాను॥
పుంజోలే చెలియా జ అ ణ వితే, సంజాలే గుడిలోను అ ణ పైలే
బాము బిలీ బిలీ, మామ లిబీ లిబీ॥




**యశోత :**

ఈవనిలో కోయిలనై, కోయిలపాటే గానమునై
గానముకోరే చెవినై, నా చెవిలో నేనే ధ్వనిస్తా॥
మింటచనే మేఘమునై, మేఘములోని చంచలనై
చంచలకోరే గురినై, నా గురిలో నేనే నటిస్తా॥
నా హృదిలో మోహమునై, మోహము చూపే ప్రేమమునై
ప్రేమనుకోరే ప్రియునై, నా ప్రియుని నేనే వరిస్తా॥

**కిరాత దంపతులు :**

హరహర హరహర ఢమరుక నాదం పరశివ వేదం పరమరహస్యం
తెలిసికోండయా తెలిసికోండయా.
మన్నూ మిన్నూ యేదో, మనకన్నుల చూచేదేదో
మన్నూ మిన్నూ కానక తిరిగే అన్నల అక్కల అహామదియేదో॥ తెలి॥
పగటికి వెనుకే రేయీ, ఆ రేయికి వెనుకే పగలూ
పగటికి రేయికి వెనకాలేమిటో! దిగిదిగిదిగిదిగి తద్ది తకతోం॥ తెలి॥
నిప్పున కాగిన నీళ్లే ఆ నిప్పును ఆర్పును మళ్ళీ
గొప్పధర్మమిది గొప్పధర్మమిది గొప్పధర్మమని తూపినుకోళ్ళే॥ తెలి॥
కత్తులుకట్టినకోడి శివమెత్తి చచ్చేపోరాడీ
కత్తులలోనే గమ్మతుఉందా కత్తీముట్టితే నెత్తికొచ్చును॥ తెలి॥

Printed at the B. N. K. Press Madras.


రానున్న వాహిని చిత్రము
మల్లీశ్వరి
మరుపురాని మనోహర ప్రణయ గాథ
డైరెక్టరు......
బి. యన్. రెడ్డి